సంపుటి : 04 | సంచిక : 364
పేజీలు : 08 | వెల: రూ.5/-
శుక్రవారం
నవంబర్ 28, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

# వరంగల్ వాయిస్
Evening Daily



## ఏసీబీ ట్రాప్..పెద్దవంగర తహసీల్దార్ అరెస్ట్

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల తహసీల్దార్ మహేందర్ ను ఏసీబీ అధికారులు రెడ్ హాండెడ్ గా పట్టుకున్నారు. వ్యక్తి నుంచి రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా పథకం ప్రకారం ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. రాత్రి కోర్టుకు సరేండర్ చేసి జైలుకు తరలించారు.
– వరంగల్ వాయిస్, మహబూబాబాద్




# తండా ఒక్కటే.. ఓటింగే వేరు !

- ఓటర్లను విడిదీస్తున్న సీసీ రోడ్డు
- ఓ వైపు మున్సిపాలిటీ.. మరో వైపు గ్రామ పంచాయతీ
- మొత్తం ఓటర్లు 250
- ఇందులో గ్రామ పంచాయతీ ఓటర్లు 90
- డిసెంబర్ 14న పోలింగ్

ఆ ఊరు పేరు లచ్చ తండా. ఇది డోర్నకల్ పట్టణ శివారులో ఉంది. ఇక్కడ 250 మంది ఓటర్లు ఉన్నారు. నిత్యం వీరంతా కలిసి మెలసి ఉన్నప్పటికీ ఎన్నికలు వీరిని రెండు ముక్కలు చేస్తున్నాయి. లచ్చ తండాలోని ప్రధాన రహదారికి ఓ వైపున మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లు ఉంటే మరో వైపు గ్రామపంచాయతీ ఓటర్లుంటారు. గ్రామ పంచాయతీలోని సీసీ రోడ్డు డోర్నకల్ పట్టణ శివారు లచ్చ తండాను రెండుగా విభజిస్తోంది. తండాకు కుడి వైపున ఉన్న ప్రాంతం డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో ఉంది. దీంతో ఇక్కడి ఓటర్లు కౌన్సిలర్ ఎన్నికలో పాల్గొంటున్నారు. అదే విధంగా ఎడమవైపు ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని లచ్చ తండా ఓటర్లు ఉంటారు. లచ్చ తండాలో మొత్తం 250 మంది ఓటర్లు ఉంటే సుమారు 160 మంది ఓటర్లు మున్సిపాలిటీ పరిధిలో ఉండగా 90మంది ఓటర్లు లచ్చ తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నారు. దీంతో లచ్చ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని వారంతా డిసెంబర్ 14న నిర్వహించనున్న మూడో విడత ఎన్నికల్లో పాల్గొనేందుకు సిద్ధపడుతుండగా మున్సిపాలిటీ పరిధిలోని ఓటర్లంతా వీరి వ్యవహారాలను చూస్తూ ఉండిపోతున్నారు. ఈ వింతపై జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు.
- వరంగల్ వాయిస్, డోర్నకల్



## థాయిలాండ్ లో సత్తా చాటిన మనోళ్లు

షటిల్ పోటీలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవ మూర్తి ప్రతిభ

చైనా, మలేషియా క్రీడాకారులపై గెలుపు

థాయిలాండ్ తో నువ్వా నేనా అన్నట్లు సాగిన పోటీ

ఘనంగా సన్మానించిన తోటి క్రీడాకారులు

అభినందనలు తెలిపిన వరంగల్ వాయిస్ కుటుంబం

8లో..



2లో..

## కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం

- బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్
- పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా దివస్ పోస్టర్ ఆవిష్కరణ



2లో..

## ఇల్లు కావాలంటే.. జేబు నింపాల్సిందే

- పథకం పేరుతో పైసలు వసూలు
- అధికార పార్టీ నాయకుడి దందా
- పక్కదారి పడుతున్న ప్రభుత్వ పథకం



# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం

- **బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**
- **పార్టీ శ్రేణులతో కలిసి దీక్షా దివస్ పోస్టర్ ఆవిష్కరణ**

**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** కేసీఆర్ పోరాట ఫలితమే నేటి తెలంగాణ స్వరాష్ట్రమని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ నెల 29వ తేదీ శనివారం నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద నిర్వహించనున్న దిక్షా దివస్ కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ అధ్యక్షత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేసీఆర్ పోరాట స్ఫూర్తే నేటి తరానికి ఆదర్శం అన్నారు. 16 ఏండ్ల క్రితం కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే పోరు రణ నినాదం ఉద్యమించి స్వరాష్ట్రాన్ని కేసీఆర్ నాయకత్వంలో సాధించారన్నారు. 60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ కేసీఆర్ అన్నారు. 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించారన్నారు. 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలచిందన్నారు. నాటి ఉద్యమ చరిత్రను నేటి తరానికి తెలిపేందుకే దిక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో నక్కలగుట్టలోని కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, ఇమ్మడి లోహిత రాజు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, తండమల్ల వేణు, జోరిక రమేష్, డివిజన్ అధ్యక్షులు కంజర్ల మనోజ్ కుమార్, పున్నం చందర్, కొండ శ్రీనివాస్, పులి విక్రమ్, ఖలీల్, దువ్వ కనకరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, నీలం సుహాస్, కోటేశ్వర్ రావు, చిన్న, రంజిత్, సీనియర్ నాయకులు రిజ్వానా మసూద్, నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, జానకీ రాములు, బుద్దె వెంకన్న, సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, నార్లగిరి రమేష్, పానుగంటి శ్రీధర్, మూటిక రాజు యాదవ్, అఫ్జల్, నాయకులు తక్కళ్లపల్లి వినీల్ రావు, రవీందర్ రెడ్డి, గొర్రె విజయ్, మిట్టపెల్లి రమేష్, మహేందర్, రమేష్, గుండు శ్రీను, శ్యామ్ రెడ్డి, రాజ్‌కుమార్, అనిల్, బరిగెల వినయ్, ఇస్మాయిల్, పుల్లయ్య, సుమన్, కోండ్ర శంకర్, ప్రసాద్, దేవమ్మ, సారిక, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, వీరస్వామి, సందీప్ యాదవ్, పరుశురాం శేఖర్, తదిరతలు పాల్గొన్నారు.

# ఇల్లు కావాలంటే.. జేబు నింపాల్సిందే

- **పథకం పేరుతో పైసలు వసూలు**
- **అధికార పార్టీ నాయకుడి దందా**
- **పక్కదారి పడుతున్న ప్రభుత్వ పథకం**

**వరంగల్ వాయిస్, దామెర :** దామెర మండల కేంద్రానికి చెందిన ఒక సీనియర్ కాంగ్రెస్ నాయకుడి దనదాహం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రాణ సంకటంగా మారింది. సదరు నాయకుడు గ్రామానికి చెందిన ఒక మహిళకు ఇందిరమ్మ ఇళ్లు ఇప్పిస్తానని మాయ మాటలు చెప్పి జేబు నింపుకున్నట్లు ఆరోపణలొస్తున్నాయి. ముడుపులు తీసుకున్న నాయకుడు ఇదిగో.. అదిగో అంటూ కాలయాపన చేయడంపై సదరు మహిళ ఆగ్రహించడం వివాదాస్పదంగా మారింది. ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి మచ్చ తీసుకొస్తుందని పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పార్టీపై ప్రజల్లో చులకన భావం ఏర్పడే ప్రమాదముందంటున్నారు. అక్రమ పద్ధతుల్లో మోసపూరితమైన వసూళ్లకు పాల్పడుతున్న నాయకులను గుర్తించి పార్టీ తగిన చర్యలు తీసుకోవాలని, బాధిత మహిళలకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి న్యాయం చేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.



# తరగతి గదిని ప్రారంభించిన గంట రవి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** కన్న తల్లిదండ్రులను, పుట్టిన ఊరిని, చదువుకున్న బడికి ఎంత చేసిన తక్కువే అనే సిద్ధాంతాన్ని నమ్ముకున్న సత్యం కంప్యూటర్స్ అధినేత గంట రవి కుమార్ అన్నారు. విద్యావేత్తగా దాతృత్వం చాటుకున్న గంట రవికుమార్ 2020 సంవత్సరంలో ఏవీవీ కళాశాలలో ప్లాటినం బ్లాక్ నూతన భవనంలో తరగతులు నిర్మించడానికి తన వంతు సహకారంగా రూ.5 లక్షలు ఇవ్వడం జరిగింది. భవన నిర్మాణం పూర్తి కావడంతో శుక్రవారం చందా కాంతయ్య జయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ ఏవీవీ కళాశాల ప్లాటినం బ్లాక్ భవన తరగతి గదిని గంట రవికుమార్ ప్రారంభించారు.

# సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి

- **కలెక్టర్ డాక్టర్ సత్యశారద**
- **రెండో రోజు సైన్స్ ఫెయిర్ కు పోటెత్తిన విద్యార్థులు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్యార్థి దశ నుంచే సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. వరంగల్ ఉర్సు గుట్ట తాళ్ళ పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో జరుగుతున్న ఇన్స్పైర్ అవార్డ్స్ మనక్, ఆర్ బీవీపీ సైన్స్ ఎగ్జిబిషన్ కి రెండో రోజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై ఇన్స్పైర్ సైన్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించి విద్యార్థుల ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ అభినందనలు తెలిపారు. ఉదయం నుంచే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శాస్త్రాభిమానులు బారులు తీరారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన బాలబాలికలు తమ ప్రతిభను శాస్త్రీయ ఆలోచనలతో సమన్వయం చేస్తూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే విధంగా రూపొందించిన మోడళ్లు ప్రదర్శించారు. విద్యార్థులు సైన్స్ ఫెయిర్ స్ఫూర్తితో ముందుందు మరిన్ని ఉత్తమమైన ప్రాజెక్టులు రూపొందించాలని, పాఠశాల స్థాయి నుండి సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలని, విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు దృష్టి సారించేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. శాస్త్రం పట్ల విద్యార్థుల ఆసక్తి, ప్రయోగ పరిజ్ఞానం, సృజనాత్మకత చూసి సందర్శకులు ముచ్చటపడ్డారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ 'గ్రామీణ, పట్టణ, ఆదివాసి పరిసరాల నుంచి వచ్చిన విద్యార్థులు శాస్త్రీయమైన ఆలోచనలతో ముందుకు రావడం ఇది భారత భవిష్యత్తుకు గొప్ప సంకేతమన్నారు. శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందించడం, ప్రయోగాత్మక జ్ఞానం పాఠశాల స్థాయి నుంచే పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం' అన్నారు. జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ విభిన్న ఆలోచనలతో విద్యార్థులు వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించడం సంతోషదాయకమన్నారు. కాలుష్యాన్ని తగ్గించడం ఎలా అనే అంశంపై ఈరోజు సెమినార్ కార్యక్రమము నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమం ఉందని, వివిధ పాఠశాలలు విద్యార్థులను సైన్స్ ఫెయిర్ కు పెద్ద ఎత్తున తీసుకుని రావాలని డీఈఓ రంగయ్య నాయుడు, జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ కోరారు.

# గ్రామ అభివృద్ధికి కేంద్ర నిధులే ఆధారం

- **బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి**



**వరంగల్ వాయిస్, శాయంపేట :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి అన్నారు. గెలిచిన అభ్యర్థులు కేంద్రం నుంచి గ్రామాల అభివృద్ధికి మరింత వేగంగా నిధులను తీసుకురాగలరని ఆయన పేర్కొన్నారు. శాయంపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల సన్నాహక సమావేశం బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జన్నె మొగిలి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జన్నె మొగిలి మాట్లాడుతూ, మూడవ విడతగా శాయంపేట మండలంలో జరగనున్న సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామ పంచాయతీకి వచ్చే నిధులలో ఎక్కువ మొత్తం కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తున్నాయని పేర్కొన్నారు. "గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. గ్రామాలు అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుందనే నినాదంతో ముందుకు వెళుతోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపించడం ద్వారా గ్రామాల అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుంది," అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడెపాక స్వరూప, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శులు భూతం తిరుప, మామిడి విజయ్, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, వనం దేవరాజ్, గడ్డం రమేష్, మోత్కూరి సత్యనారాయణ, యువ మోర్చా జిల్లా నాయకులు కొత్తపల్లి శ్రీకాంత్, లడే శివ, దళిత మోర్చా మండల అధ్యక్షుడు మంద సురేష్, మండల ఉపాధ్యక్షులు కోమటి రాజశేఖర్, మండల కార్యదర్శులు మేకల సుమన్, వంగరి శివ, కోశాధికారి కుక్కల మహేష్, ఎర్ర రాకేష్ రెడ్డి, భూత్ అధ్యక్షులు వంగాల భాస్కర్ రెడ్డి, పున్నం సాంబయ్య, పెద్దిరెడ్డి సీతారాం రెడ్డి, ఎర్ర తిరుపతిరెడ్డి, మూడెడ్ల పైడి, మంద మధు, చెక్క దినేష్, కొంగరి సుధాకర్, మైల ప్రమోద్, కన్నెబోయిన రమేష్ పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శుక్రవారం, నవంబర్ 28, 2025

# పూలే ఆశయాల సాధనకు ఐక్య పోరాటం అవసరం

◆ పద్మశాలి పరపతి సంఘాల జేఏసీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా, పద్మశాలి పరపతి సంఘాల జేఏసీ హనుమకొండ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ కన్వీనర్ వైద్యం రాజగోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే నవంబర్ 28, 1890న భౌతికంగా స్వర్గస్తులైనా, అణగారిన వర్గాలు, బీసీ వర్గాల మదిలో నిరంతరం జీవించి ఉన్నారని అన్నారు. అంటరానితనం నిర్మూలనకు, అణగారిన వర్గాలందరికీ భారత రాజ్యాంగం ప్రకారం ఉన్నత వర్గాలతో సమానంగా హక్కులు లభించాలని కృషి చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. దాదాపు రెండు శతాబ్దాల క్రితమే మహిళా హక్కుల కోసం పోరాడి, ఆడపిల్లలకు విద్య ఉంటేనే అణగారిన వర్గాలు, వెనుకబడిన కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకుని ఉన్నత వర్గాలుగా ఎదుగుతాయని పూలే భావించారని రాజగోపాల్ గుర్తుచేశారు. ఈ ఆలోచనతోనే మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు తెరిచి విద్యను అందించినట్లు తెలిపారు. "పూలే ఆలోచనలు దాదాపు 200 సంవత్సరాలు గడిచినా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. బీసీలకు సరైన చట్టబద్ధ రిజర్వేషన్లు లేవు. ఉన్నత వర్గాలు, అగ్రవర్ణాలు, బీపీఎల్ కేటగిరిల మధ్య తారతమ్యాలు అలాగే కొనసాగుతున్నాయి. సమాన హక్కుల కోసం రెండు శతాబ్దాల క్రితమే ప్రయత్నించిన పూలే ఆశయాలను కొనసాగిస్తూ, మనం పోరాడి సాధించడానికి కృషి చేయాలి" అని రాజగోపాల్ గారు ఈ సందర్భంగా అందరికీ మనవి చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన విధంగానే, బీసీలకు కూడా చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించి ఈ వివక్షను తొలగించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. భద్రకాళి ఆలయం ధర్మకర్త బింగి సతీష్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఆశయాలను ఐక్యతతో పోరాడి సాధించుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ భీమారం సంఘాల నుంచి మెరుగు సత్తయ్య, గడిపల్లి ప్రభాకర్, సుధానగర్ సంఘం అధ్యక్షులు వల్పదాసు సదానందం, బత్తుల సూర్య నారాయణ, రెడ్డి కాలనీ ఉపాధ్యక్షులు నరేందర్, రాంనగర్ నుంచి కక్కెర్ల నాగరాజు, టీపీపీఎస్ కార్యదర్శి గైని సత్యనారాయణ తదితరులు పాల్గొని ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

# పూలేకు ఘన నివాళి



**వరంగల్ వాయిస్, గణపురం:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు గణపురం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధన కోసం కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, బహుజనుల కోసం మహనీయులు తమ జీవితాలను అంకితం చేయడం చిరస్మరణీయమని కొనియాడారు. వారి కృషిని స్మరించుకుంటూ ఈ 135వ వర్ధంతిని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు దూడపాక పున్నం, మండల నాయకులు రౌతు వెంకన్న, చిలువేరు ఉదయాకర్, ఇంజపెల్లి రవికుమార్, బండి శీను, మూల రఘు, చిలువేరు విద్యాసాగర్, బండి రంజిత్, జన్నె రాజు తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల విద్యకు బాటలు వేసిన విద్యావేత్త పూలే



**వరంగల్ వాయిస్, కేయూసీ క్యాంపస్:** బహుజనులకు విద్యను అందించి, వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే అని పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ గుర్తు చేసుకున్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలోని పూలే ప్రాంగణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ మల్లేశ్వర్ మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి పూలే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. బడుగుల సాధికారత (Empower-ment) కల్పించడంలో ఆయన ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పాస్ అధ్యక్షులు తాడూరి శాస్త్రి, పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, పాస్ నాయకులు డాక్టర్ కే.భిక్షాలు, శ్రీరామ్ వీరయ్య, డాక్టర్ ఎన్.వీణ, కందుల తరుణ్, తుర్పాటి వెంకటేష్, మాలోత్ సురేందర్, పి.వైష్ణవి, యశస్విని, డాక్టర్ ఎస్.జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వం, విద్యే లక్ష్యంగా ముందుకు సాగాలి

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, హనుమకొండ చౌరస్తా :** మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకుని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాళులర్పించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలాగే ములుగు రోడ్డులో ఉన్న పూలే విగ్రహానికి, చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పూలే చూపిన సమానత్వం, న్యాయం, విద్యా హక్కుల మార్గం నేటికీ సమకాలీనమైనదని పేర్కొన్నారు. సమాజం ముందుకు వెళ్లాలంటే విద్యే ఏకైక సాధనమని పూలే ఇచ్చిన సందేశాన్ని ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. పూలే సిద్ధాంతాలు అందరికీ ప్రేరణగా ఉండాలని, ఆ విలువలను ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా బలపరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వీ. శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామన్నపేటలో పూలే వర్ధంతి



**వరంగల్ వాయిస్, మట్టెవాడ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్థానిక రామన్నపేటలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బీసీ ఉద్యమ నాయకులు తాళ్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముప్పాకాంతయ్య, అర్బన్ బీసీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు అప్పరాజు రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన, విద్య, సమానత్వం కోసం పూలే చేసిన కృషిని కొనియాడారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిశాల బాలరాజు, బీసీ సంఘర్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పూజారి కుమార్ స్వామి, జిల్లా బీసీ గౌడ సంఘం నాయకుడు గట్టు చందు గౌడ్, యాదగిరి, నల్ల సత్యనారాయణ, అరవింద్, మంతెన రాజేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే వర్ధంతి సందర్భంగా అన్నదానం



**వరంగల్ వాయిస్, రామన్నపేట:** మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతిని పురస్కరించుకుని, రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, సమాజంలోని కులపరమైన వివక్షత, అన్యాయాలను రూపుమాపడానికి పూలే తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. "ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ముందుకు నడవాలి. భావితరాల వారికి ఆదర్శప్రాయంగా ఉండాలి" అని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, కోఆర్డినేటర్ మోహన్ వారణాసి, సభ్యులు శైలజ, ప్రకాష్, సర్వర్ బి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సాధికారత సాధ్యం



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా విద్యతోనే సమాజంలో సాధికారత సాధ్యమవుతుందని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. శుక్రవారం విశ్వవిద్యాలయం బీసీ సెల్ సంచాలకులు డాక్టర్ బి.సతీష్ సారథ్యంలో, దూర విద్య ప్రాంగణంలో పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి, ఇతర ప్రముఖులు పూలే దంపతుల (జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే) విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. వీసీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి, అణగారిన ప్రజల అభివృద్ధికి జ్యోతిరావు పూలే దంపతులు విశేష కృషి చేశారని కొనియాడారు. నేటి యువతరం ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య బి.సురేష్ లాల్, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజుతో పాటు పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశోధనల్లో విద్యార్థులు రాణించాలి

● కేయూ వీసీ ప్రొ.ప్రతాప్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్:** విద్యార్థులలో పరిశోధన, సైన్స్ సబ్జెక్టు పట్ల అభిరుచి కలగడానికి నోబెల్ ప్రైజ్ డే ఉత్సవాలు ఎంతగానో ఉపయోగపడతాయని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. కె.ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ యూనివర్సిటీ స్వర్ణోత్సవాల సందర్భంగా వచ్చే నెల డిసెంబర్ 9, 10 తేదీలలో డీన్, స్టూడెంట్స్ ఎఫైర్స్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నోబెల్ ప్రైజ్ డే సెలబ్రేషన్స్ బ్రోచర్ ను శుక్రవారం వీసీ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ.కె.ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనల్లో రాణించాలని, సబ్జెక్ట్ పట్ల అభిరుచి పెంచుకోవాలని పిలుపునిచ్చారు. పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందిన వారిని విద్యార్థులందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొంటూ, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ. వి. రామచంద్రం, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మనోహర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. కృష్ణవేణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. మామిడాల ఇస్తారి, మరియు కార్యక్రమ విద్యార్థి కన్వీనర్లు వికాస్, శ్రేయ, హరిత పాల్గొన్నారు. డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ. మామిడాల ఇస్తారి, ప్రిన్సిపాల్స్ ప్రొ.మనోహర్, ప్రొ.కృష్ణవేణి కార్యక్రమ వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో అంతర్జాతీయ శాస్త్రీయ అవగాహనను పెంపొందించేందుకు, నోబెల్ విజేతల ఆవిష్కరణలను గుర్తు చేసేందుకు, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఉద్దేశించబడిందని తెలిపారు. డిసెంబర్ 9, 2025న కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఇంగ్లీష్, ఎకనామిక్స్ విభాగాలతో పాటు లైఫ్ సైన్సెస్ (బాటనీ, జూవాలజీ, మైక్రోబయాలజీ, బయో కెమిస్ట్రీ, బయో టెక్నాలజీ), ఫార్మసీ విభాగాలలో విద్యార్థులకు నిర్దేశించిన అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్లు, వక్తృత్వ పోటీలు ఉంటాయి. రసాయన శాస్త్రంలో "శాస్త్రం, సమాజాన్ని మార్చిన నోబెల్ రసాయన ఆవిష్కరణలు", భౌతిక శాస్త్రంలో "నోబెల్ భౌతిక ఆవిష్కరణలు ఆధునిక ప్రపంచాన్ని ఎలా ఆకృతీకరించాయి", లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు "నోబెల్ ఆవిష్కరణలు మానవ ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడతాయి" వంటి అంశాలపై పోటీలు జరుగుతాయి. పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు తమ పేర్లను డిసెంబర్ 5 లోపు తమ విభాగానికి లేదా ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. డిసెంబర్ 10న నిర్దేశించిన విభాగాల్లో నోబెల్ బహుమతి లభించిన పరిశోధన అంశాలపై విషయ నిపుణులతో సెమినార్లు నిర్వహించబడతాయి. ముగింపు కార్యక్రమంలో వీసీ, రిజిస్ట్రార్లు ముఖ్య అతిథులుగా హాజరై పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ ఆఫీసర్లు డా.రాధికా, డా.నిరంజన్ లు పాల్గొన్నారు.

## 'కలివి వనం'తో పర్యావరణ పరిరక్షణ సందేశం




**వరంగల్ వాయిస్, ప్రెస్ క్లబ్ :** ప్రకృతిని పరిరక్షించాలనే గొప్ప ఉద్దేశంతో తెరకెక్కిన 'కలివివనం' చిత్రం ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ సినిమా కేవలం వినోదం కోసమే కాకుండా, రాబోయే తరాలకు ముఖ్యమైన సందేశాన్ని అందించే లక్ష్యంగా రూపొందించబడింది. నేటి సమాజంలో మంచినీటిని ఎలాగైతే కొనుక్కొని తాగుతున్నామో, రాబోయే రోజుల్లో ఆక్సిజన్‌ను కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితి రాకుండా ఉండాలంటే మనం ఏం చేయాలి? అనే ప్రధాన అంశాన్ని ఈ సినిమా లో చర్చించడం జరిగింది. ఈ సందేశాన్ని ప్రతి ఒక్క పిల్లవాడు, పెద్దవాడు తప్పకుండా చూడాలని, అర్థం చేసుకోవాలని చిత్ర బృందం కోరుకుంటోంది. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేసే దిశగా ఈ చిత్రం ఒక సామాజిక బాధ్యతగా రూపొందించబడింది. సినిమా ముఖ్య ఉద్దేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి, చిత్ర బృందం ఇప్పటికే జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ), పోలీసు కమిషనర్ ను కూడా కలిసి వివరించింది. ఈ సినిమాలోని సందేశం ప్రతి ఒక్క విద్యార్థికి చేరేలా సహకరించాలని కోరగా, వారు కూడా సానుకూలంగా స్పందించి, చిత్ర బృందానికి పూర్తి మద్దతు ప్రకటించారు. పత్రికా, మీడియా మిత్రులందరూ సహకరించి, 'కలివివనం' సినిమాలోని గొప్ప సందేశం ప్రతి ఒక్క పిల్లవాడికి, ప్రతి గడపకు చేరే విధంగా సహాయం చేయాలని చిత్ర బృందం మనస్ఫూర్తిగా కోరుతోంది. మీ సహకారంతో పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి ఈ చిత్రం ఒక ముందడుగు అవుతుందని ఆశిస్తోంది.

## మండల స్థాయి ఇంగ్లీష్ పోటీల్లో నడికూడ విద్యార్థుల ప్రభంజనం



**వరంగల్ వాయిస్, నడికూడ:** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో జడ్పీహెచ్‌ఎస్ నడికుడ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన ఎడ్యుక్వెస్ట్, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీల్లో ఈ పాఠశాల నుంచి ముగ్గురు విజేతలుగా నిలిచి జిల్లా స్థాయికి అర్హత సాధించారు. ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో సీనియర్ విభాగంలో ఈ.యూమిక,తొమ్మిదవ తరగతి విద్యార్థి మొదటి స్థానంలో నిలిచింది. జూనియర్ విభాగంలో కే.అఖిరానంద్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి మొదటి స్థానంలో గెలుపొందారు. ఎడ్యుక్వెస్ట్ ప్రతిభ పోటీల్లో సీనియర్ విభాగంలో బి.హరీష్ కుమార్, 9వ తరగతి విద్యార్థి మొదటి స్థానంలో నిలిచారు. మండల స్థాయిలో మొత్తం నలుగురు విజేతలుగా నిలవగా, జడ్పీహెచ్‌ఎస్ నడికూడ నుండే ముగ్గురు విజేతలుగా నిలవడం విశేషం. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.హనుమంతరావు కలములను బహుమతులుగా అందజేసి అభినందించారు. జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో కూడా విజేతలుగా నిలిచి పాఠశాల గౌరవాన్ని పెంచాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులను పోటీ పరీక్షలకు తీర్చిదిద్దిన ఆంగ్ల ఉపాధ్యాయురాలు పారిపెల్లి జయని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, సుమలత, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి, సుభాని, శారద, జ్యోత్స్న పాల్గొన్నారు.

## పంతులుపల్లి పాఠశాలలో తనిఖీ



**వరంగల్ వాయిస్, నల్లబెల్లి :** మండలంలోని నాగరాజుపల్లి గ్రామ పరిధిలో ఉన్న పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి ప్రత్యేక బృందం క్షుణ్ణంగా తనిఖీ చేసింది. నోడల్ అధికారి ఓదెల పార్థసారథి, టీం సభ్యులు తాటిపెల్లి చైతన్య సమక్షంలో పాఠశాల హెడ్మాస్టర్ కర్ణకంటి రాంమూర్తి నేతృత్వంలో పాఠశాల పనితీరుపై ఈ ప్యానల్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఉదయం ప్రార్థనా సమయం నుంచి సాయంత్రం పాఠశాల ముగింపు సమయం వరకు పాఠశాల పనితీరును బృందం పరిశీలించింది. ముఖ్యంగా ఈ కింది అంశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రగతి (అకడమిక్ రికార్డులు), పాఠశాలలోని మౌళిక సదుపాయాలు, పరిశుభ్రత, విద్యార్థుల మధ్యాహ్న భోజన నాణ్యత, ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్, బోధనాభ్యసన సామాగ్రి, ఫార్మాటివ్, సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్‌కు సంబంధించిన రికార్డులు, చదువుతో పాటు విద్యార్థులు ఆటలు, పాటలు, స్కిట్స్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే తీరును పరిశీలించారు. ఈ సమగ్ర పరిశీలన అనంతరం, పాఠశాల పనితీరుపై జిల్లా బృందం సంతృప్తిని వ్యక్తం చేసింది. అయినప్పటికీ, పాఠశాల పనితీరులో మరింత మెరుగుదల సాధించడానికి దోహదపడే కొన్ని సూచనలు, సలహాలు బృందం సభ్యులు అందజేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**వరంగల్ వాయిస్, పరకాల:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్‌లను గెలిపించుకుని, గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను అత్యధికంగా ఎగురవేయాలని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పరకాల మండలంలోని అలియాబాద్, వెల్లంపల్లి గ్రామాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పాలన అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని దేవేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల సమన్వయ కమిటీ సభ్యులు నలుబోలు కిష్టయ్య, కొత్తపల్లి రవి, బొజ్జం రమేష్, అల్లం రఘు నారాయణ, దుగ్యాల రాజేశ్వరరావు, ఇనుగాల రమేష్, తక్కలపల్లి స్వర్ణలత జీవన్, పల్లెబోయిన శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పెండ్యాల కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యం, విజేందర్ రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, విజేందర్, పెండ్యాల రమేష్, అలియాబాద్, వెల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో డబ్బు, మద్యాన్ని పంచే వారిని ఓడించండి

■ తక్కళ్లపల్లి శ్రీనివాస రావు పిలుపు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో డబ్బు, మద్యం పంపిణీ చేసి గెలవాలని చూసే అభ్యర్థులను ప్రజలు తిరస్కరించి, నిజాయితీపరులకు పట్టం కట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం వరంగల్ నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో వరంగల్ జిల్లా సీపీఐ సమితి సమావేశం అక్కపల్లి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల గొంతుకగా నిలిచిన కమ్యూనిస్టులను గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నుకోవాలని కోరారు. బూర్జువా రాజకీయ పార్టీలు రకరకాల హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాయని, అలాంటి పార్టీలకు ఈ ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ప్రజా సమస్యలను విస్మరించి, కేవలం పరస్పరం దూషణలు చేసుకుంటున్న రాజకీయ పార్టీలను ప్రజలు తిరస్కరించాలని ఆయన కోరారు. నిజాయితీ, నిబద్ధతతో ప్రజల కోసం పని చేసే కమ్యూనిస్టు పార్టీల అభ్యర్థులను ఎన్నికలలో ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, బుస్సా రవీందర్, తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, సంగి యెలేంధర్, ఐతే యాకయ్య, లాదేళ్ల శరత్ పాల్గొన్నారు.

# భారతదేశ ఆధునిక వైతాళికుడు పూలే

**• బీసీ కుల సంఘాల ఐక్యవేదిక నివాళి**



**వరంగల్ వాయిస్, కేయూసీ క్యాంపస్ :** భారతదేశ ఆధునిక యుగ వైతాళికుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా కేయూసీ దూర విద్య ప్రాంగణంలోని పూలే విగ్రహానికి బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బింగి శ్రీనివాస్ పూలదండ వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలబోజు శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు రావుల కార్ సురేష్, బింగి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బింగి శ్రీనివాస్ మాట్లాడుతూ, పూలే జీవితం, ఆయన చేసిన సేవలను వివరించారు. “అగ్రవర్ణాల నుంచి అణగారిన వర్ణాలను కాపాడిన మహనీయుడు పూలే. బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాడటమే ప్రథమ కర్తవ్యంగా తాను ప్రజలను చైతన్యపరిచి పోరాటం చేసిన వ్యక్తి. “ పూలే 1827, ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారాలో తోటమాలి కుటుంబంలో జన్మించారని, పసిప్రాయంలోనే తల్లిని కోల్పోయారని తెలిపారు. ప్రాథమిక చదువు తర్వాత వ్యవసాయ పనుల్లో తండ్రికి సహాయం చేసినప్పటికీ, పుస్తక పఠనం అంటే ఎంతో ఆసక్తి ఉండేదని గుర్తు చేశారు. 12వ ఏట సావిత్రీబాయి పూలేతో వివాహం జరిగిన తర్వాత, కేవలం 9 సంవత్సరాల వయస్సున్న ఆమెకు విద్య నేర్పించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారని శ్రీనివాస్ కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన పూలే.. 1848లో పూణేలో తొలి దళిత పాఠశాలను, 1851లో మరో రెండు పాఠశాలలను, 1855లో రాత్రి బడులను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాలు, మహిళల అభ్యున్నతికి చేసిన కృషికి గాను ఆయనను “మహాత్మ” అని పిలిచారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా బింగి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేద్దాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో డిసెంబర్ 3న చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక విశ్రాంతి భవనంలో శుక్రవారం మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనప్పటికీ, రాష్ట్రాన్ని సాధించుకున్న అనంతరం కూడా అనేక సమస్యల వలయంలో జర్నలిస్టుల జీవితాలు కొట్టుమిట్టాడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వం ముందు పలు ప్రధాన డిమాండ్లు ఉంచారు. ఉమ్మడి రాష్ట్రంలో జర్నలిస్టులకు ఇచ్చినటువంటి హెల్త్ కార్డులు తెలంగాణ రాష్ట్రం వచ్చాక అందడం లేదు. వైద్యం అందక అనేకమంది జర్నలిస్టులు చనిపోయారని వారు ఆరోపించారు. హెల్త్ కార్డు పాలసీని ప్రకటించి తక్షణమే జర్నలిస్టులందరికీ కార్డులు ఇవ్వాలి. తక్షణమే నూతన అక్రిడేషన్ పాలసీని ప్రకటించి, నూతన కార్డులను అందించాలి. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు మంజూరు చేయాలి. ప్రభుత్వం తక్షణమే వృత్తి కమిటీలను ఏర్పాటు చేయాలి. సంక్షోభంలో ఉన్న చిన్న, మధ్యతరగతి పత్రికలను ప్రభుత్వం ఆదుకోవాలి. డిసెంబర్ 3న చేపట్టనున్న ఈ మహాధర్నాను విజయవంతం చేసేందుకు వేలాదిగా జర్నలిస్టులు తరలిరావాలని ఈ సందర్భంగా నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే–ఐజేయూ జిల్లా కోశాధికారి బిజ్జాల వెంకటరమణ గిరి, కత్తుల శ్రీనివాస్, బంజారా శ్రీకాంత్, రాము, భాస్కర్, సంతోష్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం

**■ కాంగ్రెస్, బీజేపీలను భూస్థాపితం చేస్తాం**
**■ బీసీ జేఏసీ నాయకుల హెచ్చరిక**



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా, కేంద్ర ప్రభుత్వంపై పోరాడకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటని బీసీ జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీలు తమ నాటకాలను ఆపి, బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే తెలంగాణలో ఆ రెండు పార్టీలను భూస్థాపితం చేస్తామని ఆయన హెచ్చరించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలోని పూలే దంపతుల విగ్రహాలకు వరంగల్ ఉమ్మడి బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితమే పూలే వెనుకబడిన బలహీన వర్గాల ప్రజలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన వాటా పొందాలని కలలు కన్నారని గుర్తు చేశారు. “జనాభాలో 60 శాతం ఉన్న బీసీలు మేమెంతో... మాకు అంత వాటా ఇవ్వాలని పోరాడుతున్నా, ఈ అగ్రవర్ణాలకు చెందిన పార్టీలు కనీసం స్పందించడం లేదు” అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ప్రగల్భాలు పలికారని, కానీ ఇప్పుడు రిజర్వేషన్లు కల్పించకుండా, కేంద్రంపై పోరాటం చేయకుండా గతంలో ఉన్న 23శాతం బీసీ రిజర్వేషన్లను 17శాతానికి కుదించి సర్పంచ్ ఎన్నికలకు వెళ్లడం సిగ్గుచేటన్నారు. “బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బీజేపీ పార్టీకి, రిజర్వేషన్లను కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తూ, రెడ్ల ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పే విధంగా బీసీల పోరాటాన్ని ఉధృతం చేస్తాం” అని హెచ్చరించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు అఖిలపక్షంతో కలిసి ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోడీపై ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ మొదటి వారంలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలలో 243 మంది ‘ఇండియా కూటమి’ పార్లమెంట్ సభ్యులచే పార్లమెంట్‌ను స్తంభింపజేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఒప్పించాలని ఆయన కోరారు. లేకుంటే ప్రజాక్షేత్రంలో ఈ రెండు పార్టీల ద్వంద్వ వైఖరిని ఎండగడతామని వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర, జిల్లా నాయకులు డా.చిర్ర రాజు గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, డా.సంగాని మల్లేశ్వర్, బోనగాని యాదగిరి, తమ్మెలా శోభరాణి, భీమగాని యాదగిరి, కాసగాని అశోక్ గౌడ్, సమ్మయ్య, బక్కి అవినాష్ పటేల్, తెల్ల సుగుణ, కిషోర్, ప్రమోద, మానస తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో ..



**వరంగల్ వాయిస్, పరకాల :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం పరకాలలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారంపరకాల మున్సిపల్ పరిధిలోని పెద్దరాజీపేట ఆరవ వార్డులోని స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్–చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ పూలే దంపతులు సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. విద్య ద్వారానే అణగారిన వర్గాల అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహనీయులు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మడికొండ సంపత్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎస్టీ సెల్ కమిటీ పరకాల నియోజకవర్గం కన్వీనర్ పాలకుర్తి శ్రీను, షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కన్వీనర్ గూడెల్లి సదన్ కుమార్, నాయకులు పసుల రాజకుమార్, ఉడుత సంపత్, మడికొండ రామూర్తి, మంద సురేష్, బొజ్జం సాయి, మోతే పెద్ద రాజయ్య, మోతే చిన్న రాజయ్య, అల్లే రాజయ్య, అడపా బాపూరావ్, మోరే పరశు రాములు తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేటలో..



**వరంగల్ వాయిస్, శాయంపేట:** మహాత్మ జ్యోతిరావు పూలే విద్యతో బడుగు బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు నింపారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూలే వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ విద్య, సమానత్వం, న్యాయం నేటి సమాజ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. విద్యా వెలుగులతోనే ప్రతి ఒక్కరికి సామాజిక సమానత్వం అందుతుందని నమ్మిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. పూలే ఆశయ సాధన కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ, బీసీ, బడుగు బలహీన వర్గాల పిల్లల చదువు కోసం పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, ఆబ్బు ప్రకాశ్ రెడ్డి, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, చిందం రవి తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు జ్యోతిరావు పూలే



**వరంగల్ వాయిస్, వరంగల్ :** “సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే” అని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పించి మాట్లాడారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, అమ్మాయిల విద్య, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పూలే తీసుకున్న ప్రతి అడుగు ఈ రోజుకూ మనకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. “వివక్ష లేని సమాజాన్ని కట్టడంలో పూలే చూపిన దారి అందరికీ ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో స్త్రీలను గౌరవిస్తూ, సమాజంలో వారి పట్ల వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలి” అని నిమ్మల శ్రీనివాస్ కోరారు. “సమాజంలో సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు జ్యోతిరావు పూలే,” అని ఆయన వర్ధంతి సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. అమ్మాయిల విద్య, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన తీసుకున్న ప్రతి అడుగు ఈ రోజూ మనకు స్ఫూర్తి. వివక్షలేని సమాజాన్ని కట్టడంలో పూలే చూపిన దారి అందరికీ ఆదర్శం ఆయన చూపిన మార్గంలో స్త్రీలను గౌరవిస్తూ, సమాజంలో వారి పట్ల వివక్షత లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# సృజనాత్మకత పెంపొందించేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

**• కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**వరంగల్ వాయిస్, జనగామ:** విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించే ఉద్దేశంతో జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శనలను (సైన్స్ ఫెయిర్) నిర్వహిస్తున్నామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సాన్ మారియా ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఇన్‌స్పైర్, సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సైన్స్ ఫెయిర్ కన్వీనర్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పింకేష్ కుమార్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ విద్యార్థులు ఎంచుకున్న థీమ్, సబ్ థీమ్‌లు ఈ కాలానికి, మన దేశానికి అవసరమైన విధంగా ఉన్నాయని ప్రశంసించారు. విద్యార్థులు కేవలం సైన్స్ చదవడం కాకుండా, ప్రస్తుత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. స్మార్ట్‌ఫోన్ ద్వారా అందుబాటులో ఉన్న ఏఐ (AI) యాప్స్ను సరైన సూచనలు ఇచ్చి ఉపయోగించుకోవడం ద్వారా ఎటువంటి సమాచారాన్నైనా పొందవచ్చని, ఈ అవకాశాన్ని మంచి భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా లాంటి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకొని కోర్స్ మెటీరియల్ పొందే అవకాశం కల్పించిందని, విద్యార్థులు తమ వద్ద ఉన్న స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా ఉపాధ్యాయుల సహకారంతో ఈ బోధన వీడియోలు వీక్షించాలని కోరారు. కాలాన్ని వృథా చేయకుండా, స్మార్ట్‌ఫోన్‌ను మంచి పనులకు ఉపయోగించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ సభలో ఉన్న విద్యార్థులను సైన్స్‌కు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరీక్షించారు. సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని, తమ ఆసక్తికి అనుగుణంగా తమ కోర్సులను ఎంచుకొని జీవితంలో రాణించాలని సూచించారు. అందుబాటులో ఉన్న సౌకర్యాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని కోరారు. కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో కలిసి ప్రదర్శన గదుల్లోని ప్రాజెక్టులను వీక్షించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, పరికరాలను పరిశీలించి, వాటి గురించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మొత్తం 333 సైన్స్ ఫెయిర్ ప్రాజెక్టులు మరియు 77 ఇన్‌స్పైర్ ప్రాజెక్టులు కలిపి మొత్తం 410 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి, సైన్స్ అధికారి ఉపేందర్, సైన్స్ ఫెయిర్ కో కన్వీనర్ ఏఎంవో శ్రీనివాస్, సైన్స్ ఫెయిర్ జాయింట్ కన్వీనర్ ఎంఈఓ శంకర్ రెడ్డి, ఏసీజీ రవి కుమార్, సీఎంవో నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, డీసీపీ సెక్రటరీ చంద్రబాన్, పాఠశాల కరస్పాండెంట్ జగన్ మోహన్ రెడ్డి, మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రధాన బాధ్యులు హాజరయ్యారు.

# మంత్రి కోమటిరెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట:** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే బేషరతుగా నల్గొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాస్ కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ శాయంపేట మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాయంపేట మండల తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర సాంబయ్య మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు అగ్రకుల అహంకారంతో బీసీ పద్మశాలీలను అణగదొక్కుతున్నారని ఆరోపించారు. పున్న కైలాస్ తాతలు ముత్తాతలు చేసిన సేవను గుర్తించే డీసీసీ అధ్యక్ష పదవి ఆయనకు లభించిందని సాంబయ్య అన్నారు. పదవి కేటాయింపులో భాగంగా జిల్లా మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడానికి కైలాస్ తన అనుచరులతో మంత్రి చాంబర్‌కు వెళ్లగా, మంత్రి వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. "బయటే ఉంచి, 'ఎవడు రా నీకు డీసీసీ అధ్యక్ష పదవి ఇచ్చింది? ఆ పదవి నుండి నిన్ను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తాను. నిన్ను కలిసేది లేదు, వెళ్లిపో!' అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇష్టం వచ్చినట్టు దుర్భాషలాడటం ఆయన అగ్రకుల అహంకారానికి నిదర్శనం," అని వంగర సాంబయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి చర్యను రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలీలందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారని, పున్న కైలాస్‌కు మంత్రి తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. "భవిష్యత్తులో అగ్రకుల అహంకారి రెడ్లు తెలంగాణలో తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా అగ్రకుల అహంకార రెడ్లు ఎక్కడ నుంచి ప్రజాప్రతినిధులుగా పోటీ చేసినా ఓడించాలని" ఆయన పద్మశాలీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వనం దేవరాజు, చిందం రవి, దిడ్డి ప్రభాకర్, బూర లక్ష్మీనారాయణ, రంగు ఐలుమల్లు, భాసని విద్యాసాగర్, వాలుపదాసు చంద్రమౌళి, తుమ్మ ప్రభాకర్, గొట్టిముక్కుల రమేష్, దిండిగాల రమేష్ పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

**● హాజరైన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామానికి చెందిన మరుపాక అనిత – శివ దంపతులు, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. శుక్రవారం నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరుపాక అనిత – శివ దంపతులు వినూత్న రీతిలో ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజు చిత్రపటాలతో కొత్త గృహానికి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే నాగరాజు రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కుటుంబ సభ్యులకు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రయోజనాలు ఇలాంటి కుటుంబాలకు చేరడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. ముఖ్యంగా గృహరహితులకు ఇళ్లు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించడం ద్వారా వేలాది కుటుంబాల సొంతిల్లు కల నిజమవుతోందని అన్నారు. "ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యతతో పాటు వేగవంతంగా పనులు పూర్తి చేసేలా అధికారులు, స్థానిక



ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లబ్ధిదారులు కూడా ప్రభుత్వం అందించిన సాయాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలి" అని సూచించారు. గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు సమగ్ర ప్రణాళికతో పనిచేస్తామని, ప్రతి ఇంటి సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గృహ ప్రవేశం చేసిన మరుపాక అనిత – శివ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సముద్రాల మధు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్బోలు రవి, మారుతా రవి, రమేష్ రెడ్డి అశోక్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రెస్ క్లబ్-2 సభ్యులకు సన్మానం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ప్రెస్ క్లబ్–2 నూతనంగా ఏర్పాటు అయిన సందర్భంగా ఆ క్లబ్ సభ్యులను కాళేశ్వరం ట్రాక్టర్ యూనియన్ వారు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ట్రాక్టర్ యూనియన్ సభ్యులు మర్యాదపూర్వకంగా హరిత హోటల్ వద్ద ప్రెస్ క్లబ్–2 సభ్యులను కలిసి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కోర్కొప్పుల సదాశివ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాళేశ్వరం ప్రెస్ క్లబ్–2 సభ్యులకు శాలువాలతో సన్మానించి, తమ అభిమానాన్ని చాటుకున్న ట్రాక్టర్ యూనియన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 30న వైబ్రంట్ అకాడమీ టాలెంట్ టెస్ట్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఉమ్మడి వరంగల్ జిల్లా విద్యార్థులలోని సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కోటా (రాజస్థాన్)కు చెందిన వైబ్రంట్ అకాడమీ హనుమకొండ సెంటర్‌లో స్కాలర్‌షిప్ కమ్ ఎర్లీ అడ్మిషన్ టెస్ట్ ను నిర్వహించనుంది. శుక్రవారం హనుమకొండ నక్కలగుట్టలోని విలేకరుల సమావేశంలో ఈ టెస్ట్‌కు సంబంధించిన కరపత్రాన్ని అకాడమీ డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డి విడుదల చేశారు. డైరెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని అగ్రగామి విద్యాసంస్థ అయిన వైబ్రంట్ అకాడమీలో వేల సంఖ్యలో విద్యార్థులు ఐఐటీ, నీట్ సీట్లను సాధించారని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 10వ తరగతి విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నిరూపించడానికి ఇది ఒక గొప్ప అవకాశంగా భావించి అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ సీట్ పరీక్షను ఈ నెల 30 ఆదివారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత కనబరచిన మొదటి ఐదుగురు విద్యార్థులకు ట్యూషన్ ఫీజు పూర్తి ఉచితం కల్పించడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. మిగతా ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మార్కుల ఆధారంగా ట్యూషన్ ఫీజులో కొంత రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా, ప్రతి స్కూల్‌లో నిర్వహించిన స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ప్రతిభ కనబరచిన మొదటి ముగ్గురు విద్యార్థులకు కూడా ట్యూషన్ ఫీజులో రాయితీ ఇవ్వబడుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్ శేషుకుమార్, అకడమిక్ హెడ్ రామకృష్ణ, ఏజీఎంఎస్ గుండాల రాజు, మాలోత్ నారాయణసింగ్, దండు రాజు, కోఆర్డినేటర్ రాము, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగాలకు శుభాకాంక్షలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఇటీవల డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా, పలువురు ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ వాయిస్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ కొత్తగట్టు సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ ఉస్నగిరి శ్రీకాంత్ శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నూతన బాధ్యతల్లో కూడా వెంకట్రాం రెడ్డి విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# మీ అభిమానాలే నన్ను నిలబెట్టాయి



టాలీవుడ్‌లో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో నవీన్ పోలిశెట్టి మళ్లీ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి సిద్ధమయ్యాడు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో కెరీర్‌కు బ్రేక్ రాగా, ఆ తర్వాత వచ్చిన 'జాతిరత్నాలు'తో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశాడు. ఇటీవల అనుష్కతో చేసిన 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' కూడా మంచి విజయం సాధించడంతో ఆయన స్టార్ ఇమేజ్ మరింత పెరిగింది. ఇప్పుడీ క్రమంలో తన నాలుగో సినిమాగా 'అనగనగా ఒక రాజు'ని తెరపైకి తీసుకురావడానికి సిద్ధమవుతున్నాడు. అయితే ఈ సినిమా షూటింగ్ ప్రారంభించిన కొద్ది రోజులకే జరిగిన ప్రమాదం నవీన్ కెరీర్‌కు పెద్ద బ్రేక్ ఇచ్చింది. చేతికి, వెన్నెముకకు తీవ్ర గాయాలవడంతో దాదాపు ఏడాది పాటు షూటింగ్‌కు దూరమయ్యాడు. దీర్ఘ విరామం తరువాత ఈ సినిమాను పూర్తిచేసిన నవీన్ ఇప్పుడు సంక్రాంతి 2026 కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు.సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ 'అనగనగా ఒక రాజు' ఫస్ట్ సాంగ్‌ను విడుదల చేశారు. నాది సైలెంట్ బ్యాచ్ కాదు.. అల్లరి చేసే బ్యాచ్. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే అది మీ అందరి సపోర్ట్ వల్లే. ఏజెంట్ ఆత్రేయ, జాతిరత్నాలు, మిస్ శెట్టి సినిమాలను మీరు ఎంత ప్రేమించారో తెలుసు. ఈ సినిమాను కూడా అదే ప్రేమతో ఆదరిస్తారని నమ్మకం ఉందన్నాడు. ఈ సినిమాలో పాట పాడాను, డ్యాన్స్ చేశాను? ఈ సారి పండగకి మీ ముందుకు రానున్నాను' అని అన్నారు. నవీన్ భావోద్వేగ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు 'అనగనగా ఒక రాజు'పై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ప్రమాదాన్ని జయించి, ప్రేక్షకుల ముందుకు వస్తున్న నవీన్ ప్రయాణం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

# భారీ అంచనాతో వస్తున్న దురంధర్




బాహుబలి, పుష్ప 2 లాంటి భారీ సినిమాల దెబ్బకి బాలీవుడ్ కూడా పూర్తిగా మారిపోయింది. ఇప్పటి దాకా లవ్ రొమాంటిక్ ఎంటర్ టైనర్స్ తో ఆకట్టుకున్న రణవీర్ సింగ్ కూడా ఇప్పుడు భారీ యాక్షన్ వైపు టర్న్ తీసుకుని,'ధురంధర్'అనే మాస్ యాక్షన్ థ్రిల్లర్ తో వస్తున్నాడు. రణ్‌వీర్ సింగ్, సారా అర్జున్ కాంబినేషన్ లో డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వస్తోంది దురంధర్. ట్రూ ఇన్సిడెంట్స్ ఆధారంగా రూపొందించబడిన ఈ సినిమాను 'ఉరి' దర్శకుడు ఆదిత్య ధర్ 250 కోట్ల భారీ బడ్జెట్ తో తెరకెక్కించాడు. ఇప్పటి కే రిలీజ్ అయిన ట్రయిలర్ సోషల్ మీడియాలో ట్రెండిరగ్ లో ఉంది. బి`టౌన్‌లో ఇప్పుడు పెద్ద చర్చ నడుస్తోంది. ఈ సినిమా మేజర్ మోహిత్ శర్మ బయోపిక్ అని రూమర్స్ రావడంతో దర్శకుడు క్లారిటీ ఇస్తూ 'మోహిత్ శర్మ త్యాగం గొప్పది కానీ దానికి దురంధర్‌కి సంబంధం లేదు. టైమ్ వచ్చాక ఆయన బయోపిక్‌ను గొప్పగా చేస్తాం అని అన్నారు. ఇదిలా ఉండగా ఈ సినిమా 3 గంటల 32 నిమిషాల రన్‌టైమ్ తో వస్తోంది

# స్పిరిట్ షూట్‌లో ప్రభాస్ బిజీ



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రం 'స్పిరిట్' షూటింగ్ మొదలైంది. స్పిరిట్' కోసం రంగంలోకి దిగారు కథానాయకుడు ప్రభాస్. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ముస్తాబవుతున్న బహుభాషా చిత్రమిది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ సిరీస్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఇటీవలే లాంఛనంగా మొదలైన ఈ సినిమా హైదరాబాద్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకుంది. దీనికోసం ప్రభాస్ గురువారం సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం ఆయనపై ఓ భారీ పోరాట ఘట్టాన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలిసింది. ప్రత్యేకంగా సిద్ధం చేసిన ఓ భారీ సెట్‌లో ఈ షూట్ నిర్విరామంగా కొనసాగనుంది. ప్రభాస్ ఇందులో శక్తిమంతమైన ఐపీఎస్ అధికారిగా సరికొత్త లుక్‌తో కనువిందు చేయనున్నారు. దీనికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. హీరో ప్రభాస్ శుక్రవారం నుంచి నేరుగా 'స్పిరిట్' సెట్స్‌లో జాయిన్ అయ్యారు. ఈ షెడ్యూల్ పూర్తయిన తర్వాత, చిత్ర బృందం న్యూ ఇయర్ విరామం తీసుకోనుంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే 'స్పిరిట్' చిత్ర యూనిట్ అంతా విదేశాలకు పయనం కానుంది. సినిమా రెండో షెడ్యూల్ వచ్చే ఏడాది ప్రారంభంలో మెక్సికోలో మొదలుకానుంది.

# రివాల్వర్ రీటాగా వచ్చిన కీర్తి

ఓ వైపు కథానాయికగా కమర్షియల్ సినిమాల్లో నటిస్తూనే.. మరోవైపు నాయికా ప్రాధాన్య చిత్రాలతోనూ జోరు చూపించే ప్రయత్నం చేస్తోంది కీర్తి సురేశ్. ఇప్పుడామె నుంచి వచ్చిన యాక్షన్ సినిమా 'రివాల్వర్ రీటా'. పాండిచ్చేరిని అడ్డాగా చేసుకుని ఓ నేర సామ్రాజ్యాన్ని సృష్టిస్తాడు డాన్ డ్రాకులా పాండ్యన్ (సూపర్ సుబ్బరాయన్). అతన్ని ఎలాగైనా హత్య చేసి తన సోదరుడి చావుకు ప్రతీకారం తీర్చుకోవాలని నర్సింహారెడ్డి (అజయ్ ఘోష్) ఓ ముఠాతో రూ.5 కోట్లకి ఒప్పందం కుదుర్చుకుంటాడు. దీనిలో భాగంగా పాండ్యన్‌ను హనీట్రాప్ చేసి చంపేందుకు ప్రణాళిక రచించగా.. అతను డ్రగ్స్ మత్తులో ఓ ఇంటికి వెళ్లబోయి పొరపాటున పక్క వీధిలో ఉన్న రీటా (కీర్తి సురేశ్) ఇంటికి వెళ్తాడు. అక్కడ అనుకోకుండా జరిగిన గొడవలో రీటా తల్లి (రాధికా శరత్ కుమార్) కొట్టిన దెబ్బకు పాండ్యన్ అక్కడికక్కడే ప్రాణాలు విడుస్తాడు. మరి ఆ తర్వాత ఏమైంది? డ్రాకులా పాండ్యన్ హత్య వల్ల రీటా కుటుంబం ఎలాంటి చిక్కుల్లో పడిరది? పాండ్యన్‌ను హత్య చేసి రూ.5కోట్లు కొట్టేయాలనుకున్న మార్టిన్ ముఠా వల్ల రీటాకి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? తన తండ్రి జాడ వెతుక్కుంటూ వేట మొదలు పెట్టిన బాబీ పాండ్యన్ (సునీల్)కి రీటా కుటుంబం చేసిన పని గురించి తెలిసిందా? లేదా? అన్నది చిత్ర కథ. ఇది పగ, ప్రతీకారాలతో ముడిపడి ఉన్న క్రైమ్ కామెడీ థ్రిల్లర్. కర్మ ఎవరినీ విడిచి పెట్టదు.. దాని ఫలితాన్ని అనుభవించక తప్పదనే కోణంలో సాగుతుంది. కథానాయిక కుటుంబంలో జరిగిన ఓ అన్యాయానికి కాలం కర్మ రూపంలో ఎలా బదులు తీర్చుకునే అవకాశమిచ్చిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. లైన్‌గా చూసినప్పుడు ఈ కథ ఆసక్తిరేకెత్తించేలాగే ఉన్నా.. దాన్ని తెరపై ఆవిష్కరించిన విధానం ఏమాత్రం మెప్పించదు. ఈ క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌లో ఇటు నవ్వులు.. అటు థ్రిల్ ఏదీ సరిగ్గా పండలేదు. కథా ప్రపంచాన్ని పరిచయం చేస్తూ సినిమాను మొదలు పెట్టిన దర్శకుడు.. డ్రాకులా పాండ్యన్ ప్రాణాలు కోల్పోవడంతో కీలక మలుపు తిప్పాడు. ఇక అక్కడి నుంచి ఇంట్లో శవాన్ని మాయం చేసేందుకు ఇటు రీటా కుటుంబం పడే పాట్లు.. అటు ఆ శవాన్ని దక్కించుకునేందుకు మార్టిన్ గ్యాంగ్ చేసే ప్రయత్నాలతో కథ ముందుకు సాగుతుంది.

రీటా పాత్రలో కీర్తి సురేశ్ తెరపై అందంగా కనిపించింది. నటిగా ఇది ఆమెకు సవాల్ విసిరే పాత్రేమీ కాదు. సినిమా మొత్తం దాదాపు ఒకే ఎక్స్‌ప్రెషన్‌లో కనిపిస్తుంది. ద్వితీయార్ధంలో తనలోని యాక్షన్ కోణాన్ని రుచి చూపించింది. తల్లి పాత్రలో రాధికా శరత్ కుమార్ నటన అక్కడక్కడా నవ్వులు పూయించింది. ప్రతినాయకుడిగా బాబీ పాండ్యన్ పాత్రలో సునీల్ ఆద్యంతం సీరియస్ లుక్‌లోనే కనిపించారు. తన ఆహార్యం కొత్తగా ఉంది. జాన్ విజయ్, సూపర్ సుబ్బరాయన్, అజయ్ ఘోష్ తదితరుల పాత్రలు పరిధి మేరకు ఉంటాయి.









# థాయిలాండ్‌లో సత్తా చాటిన మనోళ్లు

- షటిల్ పోటీలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవ మూర్తి ప్రతిభ
- చైనా, మలేషియా క్రీడాకారులపై గెలుపు
- థాయిలాండ్ తో నువ్వా నేనా అన్నట్లు సాగిన పోటీ
- ఘనంగా సన్మానించిన తోటి క్రీడాకారులు
- అభినందనలు తెలిపిన వరంగల్ వాయిస్ కుటుంబం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండకు చెందిన వెటరన్ షటిల్ క్రీడాకారులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవ మూర్తి థాయిలాండ్ లోని పట్టాయా మహానగరంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ లో ప్రతిభను చాటారు. ఈనెల 21 నుంచి 23 వరకు జరిగిన ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ 'సవాస్ ది కప్–2025లో రన్నరప్ గా నిలిచారు. కన్నుల పండుగగా జరిగిన ఈ అంతర్జాతీయ షటిల్ టోర్నమెంట్ లో ప్రపంచ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. 60 ప్లస్ డబుల్స్ లో ప్రభాకర్ రెడ్డి, కేశవమూర్తి జంట చైనా, మలేషియా దేశాల క్రీడాకారులపై విజయం సాధించారు. నిర్వాహక దేశమైన థాయిలాండ్ క్రీడాకారులతో నువ్వా నేనా అన్నట్లు సాగిన పోటీలో ఓటమిని చవిచూసి రన్నరప్ గా నిలిచారు. జట్టు మేనేజర్ ముచ్చ రాజిరెడ్డి ప్రోత్సాహంతో వీరి జంట అద్భుతంగా ఆడింది. థాయి చైనీస్ ఫ్రెండ్షిప్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోర్నే దబ్బరాన్సి ఆధ్వర్యంలో పట్టాయ మహానగరంలో సవాస్ ది కప్–2025 బ్యాడ్మింటన్ టోర్నీని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. అంతర్జాతీయ క్రీడాకారుల కోసం ఘనమైన ఏర్పాట్లను చేసింది. నభూతో నాభవిష్యత్తు అన్న రీతిలో కొనసాగిన ఈ అంతర్జాతీయ సెటిల్ క్రీడోత్సవాల్లో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవ మూర్తి పతకాలు సాధించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. షటిల్ టోర్నీలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన వీరిని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, వరంగల్ వాయిస్ కుటుంబం అభినందించారు.

**అభినందనల వెల్లువ..**

థాయిలాండ్ లోని పట్టాయ మహానగరంలో జరిగిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సవాస్ ది కప్–2025 టోర్నీలో సమష్టిగా రాణించి రన్నరప్ గా నిలిచిన ఓరుగల్లు షటిల్ క్రీడాకారులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవ మూర్తిని జీడబ్ల్యూఎంసీ ఇండోర్ స్టేడియంలో తోటి క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో వీరికి శాలువా కప్పి, బొకేలు ఇచ్చి అభినందించారు. ఎంతో అట్టహాసంగా జరిగిన ఈ అభినందన సభలో కొత్తగట్టు సుధాకర్, మార్త శ్రీధర్, పూతాటి రవి, కొత్తగట్టు శివ, పూసల సంతోష్, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, చదలవాడ నితిన్, చింతాకుల ప్రభాకర్, రోహన్ సింగ్, శివ , దుస్స వినయ్, పీసు రాజిరెడ్డి, కోట రమణారెడ్డి, పూజారి విజయ్, వైవీ రాజేందర్, తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గడ్డం కేశవమూర్తి మాట్లాడుతూ తమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జట్టు మేనేజర్ ముచ్చ రాజిరెడ్డి అందించిన ప్రోత్సాహం మరువలేనిది అన్నారు. వరంగల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియం క్రీడాకారులందరికి పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలిపారు.




## ఎన్నికలు సాఫీగా నిర్వహించాలి

- అందుకు తగిన ఏర్పాట్లు చేయాలి
- జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సాఫీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఎన్నికల జిల్లా పరిశీలకులు, ఐఏఎస్ అధికారి కిల్లు శివకుమార్ నాయుడు అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన ఆయనకు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మొక్కను అందించి స్వాగతం పలికారు. కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియపై హనుమకొండ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్ఓ గణేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్ లతో జిల్లా ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు దేవందర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ స్నేహ శబరిష్ మూడు దశల్లో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పూర్తి వివరాలు అందించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది నియామకం, బ్యాలట్ బాక్సులు, రవాణా, జోన్లు, రూట్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు, ప్రహరీ, సిబ్బంది వంటి అన్ని అంశాల్లో పటిష్ట చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## ఘనంగా చందా కాంతయ్య జయంతి వేడుకలు

☐ **సేవలను కొనియాడిన వక్తలు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక ఏవీవీ జూనియర్ కళాశాలలో ఆచార్య చందా కాంతయ్య శ్రేష్టి జయంతి వేడుకలు శుక్రవారం విద్యార్థులు, అధ్యాపకుల ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ నాగబండి నరసింహారావు మాట్లాడుతూ 80 ఏళ్ల క్రితం చందా కాంతయ్య పేద విద్యార్థుల కోసం ఈ సంస్థను స్థాపించారని కొనియాడారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయకుమార్ మాట్లాడుతూ మా నాన్న నడిచిన దారిలో నడుస్తూ సంస్థ మనుగడకు, విద్యార్థుల భవిష్యత్తుకు అనుక్షణం కృషి చేస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సంఘ సేవకులు వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు వందేమాతరం రవీందర్ మాట్లాడుతూ సమాజంలో అనగారిన విద్యార్థులకు చేయూతనిచ్చి నాణ్యమైన విద్యను అందిస్తూ భవిష్యత్ తరాల వారికి నిర్ణయాత్మకమైన లక్ష్యాన్ని చేరుటకు మేమెంత ప్రయత్నం చేస్తున్నామన్నారు. నగరంలోని పిల్లలందరూ ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత స్థానాల్లో నిలవాలని కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు, క్రమశిక్షణకు ఏవీవీ మారుపేరు అన్నారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులకు కావలసిన తీరులో అనేక విషయాలను క్షుణ్ణంగా వివరిస్తూ నేటి మన విద్యార్థులు రేపటి ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకోవడానికి మా వంతు ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏవీవీ ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ టి.వాసుదేవులు మాట్లాడుతూ పేద విద్యార్థి మన కళాశాలలో చేరిన మనం ఎంతో శ్రమించి వారికి ఉత్తమమైన విద్య అందించుటకు మాఆధ్యాపక బృందం నిరంతనం శ్రమిస్తోందన్నారు. చందా కాంతయ్య శ్రేష్టి జన్మదినోత్సవం సందర్భంగా విద్యార్థులందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, పాలకవర్గ సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమల





శ్రీనివాసరావు, అధ్యాపక అధ్యాపకేతర బృందం పుర ప్రముఖులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల బృందం పాల్గొని విజయవంతం చేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దాతల చేత స్వర్ణ పథకాలను అందజేశారు. రాబోయే రోజులలో విద్యార్థులందరూ జాతి నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని వక్తలందరూ ముక్తకంఠంతో కోరారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమములు సభికులను అలరించాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com